


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

మంగళవారం 12-05-2026 పేజీలు : 6



## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే

శ్రీరంగాపురం విజన్ ఆంధ్ర మే 11:మండలంలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు.ఆయన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తన వంతుగా మూడు లక్షలు విరాళంగా అందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే పండుగలు గ్రామ ఐక్యతను చాటి చెబుతాయని పండుగలను పాల్గొనడం సంతోషి దాకమని ఎమ్మెల్యే అన్నారు.కార్యక్రమంలో పెబ్బేరు, శ్రీరంగాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# రైతులు పండించిన ధాన్యం అమ్ముకోవడానికి ఎవరిని బతిమాలాల్సిన అవసరం లేదు..

- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 11:రైతులు పండించిన వడ్లను అమ్మడానికి రైతులు ఎవరిని బతిమాలాల్సిన అవసరం లేదనీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పండించిన మొత్తం ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు పూర్తి భరోసా కల్పిస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కల్యాణ సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో యాసంగి సీజన్‌కు సంబంధించిన వరి, మొక్కజొన్న కొనుగోళ్లపై వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి, అన్నదాతల శ్రేయస్సును కాపాడటమే రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు, కొనుగోలుదారులు, రైస్ మిల్లర్లు సమన్వయంతో వ్యవహరించాలని, ఎక్కడా పారదర్శకత లోపించకూడదని ఆదేశించారు. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, కొనుగోలు ప్రక్రియలో ఎవరూ ఎవరినీ బతిమాలుకునే పరిస్థితి రాకూడదని హితవు పలికారు. కొనుగోలు కేంద్రంలోనే నిబంధనల ప్రకారం వడ్లు నాణ్యత చూసుకొని తూకం చేసి రైతుకు అక్కడే రశీదు ఇచ్చేయాలని అంతే తప్ప రైతు లారీ వెంబడి మిల్లుకు వెళ్లాల్సిన



అవసరం లేదని స్పష్టం చేశారు. వడ్లు నాణ్యతను బట్టి తరుగు తాలు కొనుగోలు కేంద్రంలోనే జరగాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ లారీ మిల్లుకు వచ్చిన తర్వాత తరుగు అనే మాట మాట్లాడకుండా వడ్లు దించుకోవాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులు నాణ్యమైన వడ్లు ఇవ్వడం లేదని, ఇచ్చిన ధాన్యం మిల్లు ఆడించి ఎఫ్.సి.ఐ.కి క్వింటాలుకు 68 కిలోల చొప్పున తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని, నాణ్యమైన వడ్లు ఇవ్వకపోవడం వల్ల మిల్లర్లు నష్టపోతున్నారని మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి ఎఫ్.సి.ఐ.కి ఇచ్చే 68 కిలోల బియ్యంలో నూకలు, సరిగ్గా గింజలు నిండనివి, ఇతరత్రా కలుపుకొని దాదాపు 23 శాతం ఉంటుందని అందువల్ల మిల్లర్లు నష్టపోయే అవకాశమే లేదని, రైతులకు సహకరించి వారిని ఇబ్బంది పెట్టవద్దని కోరారు. వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ


## పరిపాలన మరింత సౌలభ్యం కోసం

- నూతన ఎంపీడీవో కార్యాలయాని ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



తిమ్మాజిపేట,మే 11 (విజన్ ఆంధ్ర) :నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండల కేంద్రంలో సోమవారం నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలు ప్రజలకు అందుబాటులో వుంటూ వారికి పారదర్శకంగా సేవలను అధికారులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి,హర్ష వర్ధన్ , లక్ష్మి నారాయణ, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్. చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు




2 పేజీలో...

## ఇందిరమ్మ సొంత ఇంటి కల సహకారమే ప్రభుత్వ లక్ష్యం-

ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి

6 పేజీలో...



## బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

- నారాయణపేట మాజీ ఎమ్మెల్యే యస్ రాజేందర్ రెడ్డి.



నారాయణపేట, మే 11 (విజన్ ఆంధ్ర): మైనర్ బాలికను అత్యాచారానికి ఒడిగట్టిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మంత్రివర్గం నుండి వెంటనే భర్త రఫ్ చేయాలని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నారాయణపేట జిల్లా సింగారం క్రాస్ రోడ్ వద్ద బి ఆర్ ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ ఫోక్సో కేసు నమోదు అయిన వెంటనే నిందితుడిని అరెస్ట్ చేయాలని బండి సంజయ్ కొడుకును ఇంకా ఎందుకు అరెస్టు చేయడం లేదని పోలీసులపై ఫైర్ అయ్యారు. సోషల్ మీడియాలో చిన్న చిన్న పోస్టులకే అరెస్టులు చేసి న నియోజకవర్గంలో సిట్ ఎంక్వయిరీ వేసిన పోలీసు యంత్రాంగం మైనర్ బాలిక విషయంలో బండి సంజయ్ కుమారుడిని

2 పేజీలో...

# జడ్చర్లలో 2.71 కేజీల గంజాయి పట్టివేత

- బెంగాల్‌కు చెందిన ఇద్దరు మహిళలు అరెస్ట్



5 పేజీలో...

## స్టేజ్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి

- ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ కి వినతి



2 పేజీలో...

1 పేజీ తరువాయి

ఐ.కే.పి., లేదా సహకార సంఘం కొనుగోలు కేంద్రాల వద్ద తాలు, తేమ, చెత్త అన్ని చూసి వడ్లు తూకం వేస్తారని, లారీ ఎక్కించిన తర్వాత గోదాం వద్ద, మిల్లు వద్ద 4-6 కిలోల తరుగు తీస్తాం అని చెప్పడంలో ఆంతర్యం ఏమిటని, ఆ హక్కు ఎవరిచ్చారని గోదాం సిబ్బందిని, మిల్లర్లను ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు సకాలంలో కొనుగోలు చేయాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజా ప్రతినిధులపై ఉందని గుర్తు చేశారు. అందుకే జిల్లా యంత్రాంగం కమిటీ ఏర్పాటు చేసుకొని రాబోయే 10-12 రోజులు ధాన్యం కొనుగోలు పైనే దృష్టి సారించాలని కోరారు. మిల్లులో ధాన్యం దించుకోవడం లేదా లోడ్ చేయడంలో హమాలీల ఆవశ్యకత చాలా ఉంటుందని, జిల్లాలో ఉన్న మొత్తం హమాలీలు ఎంతమంది ఉన్నారు, రిజిస్టర్ చేసుకున్న వారి వివరాలు తీసుకొని అందరిని ధాన్యం కొనుగోలు లో కేటాయించాలని కలెక్టర్ ను సూచించారు. మిల్లర్లు సైతం రైతుల పట్ల పెద్ద మనసు చేసుకొని రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా వడ్లు దించుకోవాలని కోరారు. దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాలో సమీక్ష నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. స్వయంగా రైతు బిడ్డ అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ఎజెండాగా పనిచేస్తూ ఆదేశాలు ఇస్తున్నారని వెల్లడించారు. వడ్లు కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ రోజులు ఉంచడం వల్ల సాధారణ 14 శాతం తేమ కంటే మరింత తగ్గిపోయి లేదా అకాల వర్షాలు పడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అందువల్ల మిల్లర్లు పెద్ద మనసు చేసుకొని వచ్చిన లారీలను తక్షణమే దించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో సుమారు 2.5 నుండి 3 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని ఇప్పటివరకు దాదాపు 1.20 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని మిగిలిన వాటిని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసేందుకు రోజుకు పది వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లుకు పంపిన ధాన్యం లారీల నుండి ధాన్యం దించుకోవడంలో మిల్లర్లు తరుగు పేరుతో కొంత ఇబ్బందులు పెడుతున్నారని అందువల్ల ప్రతి మిల్లుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలియజేశారు. మిల్లులో త్వరగా వడ్లు దించుకోకపోవడం వల్ల ట్రాన్స్పోర్ట్ సమస్య సైతం ఏర్పడుతుందని తెలియజేశారు. రానున్న 10-12 రోజుల్లో రైతులు పండించిన మొత్తం వడ్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా కల్పించారు.

### ధాన్యం కుప్పను డీకొని యువకుడు మృతి

గోపాల్ పేట విజన్ ఆంధ్ర మే 11:మండలంలోని ఏదులలో ధాన్యం కుప్పను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఎదుల గ్రామానికి చెందిన వీరపాగ కృష్ణ (26) ఆదివారం రాత్రి రేవెల్లికి వెళ్లి వస్తుండగా ఏదుల పరిధిలో ఉన్న ఏదుల బ్రిడ్జి దగ్గర ఓ రైతు మొక్కజొన్న ధాన్యాన్ని పోసి నల్ల కవర్ కప్పాడు. చీకటి ఉండడంతో కృష్ణకు ధాన్యం కనపడక కుప్ప పై నుంచి బైక్ తో సహా కిందపడడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం ఉదయం చూసిన కొందరు రైతులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. నిర్లక్ష్యంగా రోడ్డుపై ధాన్యం పోసి తన కొడుకు మృతికి కారణమైన రైతుపై చర్యలు తీసుకోవాలని దానయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దాన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాల్గు ట్రాక్టర్లు సీజ్

పెబ్బేరు, మే 11 ( విజన్ ఆంధ్ర ):పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన వ్యక్తులు తమ నాలుగు ఇసుక ట్రాక్టర్లలో రామమ్మపేట గ్రామశివారు, ఊక చెట్టు వాగుహా వద్ద ఒక ట్రిప్ కు అనుమతి తీసుకొని అదనంగా ఇంకొక ట్రిప్ అక్రమంగా ఇసుక తరలిస్తున్న నలుగురు ట్రాక్టర్ డ్రైవర్లు పట్టుబడ్డారు. నిందితులు తమ నేరాన్ని ఒప్పుకోగా ఇసుకతో నిండిన నాలుగు ట్రాక్టర్లు మరియు ట్రాలీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేయనైనది.

## తేమ పేరిట తరుగు తీస్తూ రైతుల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్...



గోపాల్ పేట విజన్ ఆంధ్ర మే 11:వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రేవల్లీ మండల కేంద్రములో రాస్తారోకో చేస్తున్న రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ శ్రీధర్ రాస్తారోకో లో పాల్గొన్నారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తహసీల్దార్ కు రైతులతో కలిసి వినతిపత్రం అందించారు. వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ రైతులకు రైతు బంధు,సకాలములో కరెంట్, సాగు నీళ్ళు,యూరియా అందించకపోయినా రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి మార్కెట్ కు తీసుకువస్తే నెలలు నెలలుగా పడిగాపులు కాస్తున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. 487 కొనుగోలు కేంద్రాలు అవసరం ఉన్నా రెండు వందల కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. వెంటనే మద్దతు ధర ఇచ్చి చివరి ప్రతి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు. కార్యక్రమములో మాజీ జెడ్.పి.టి.సి భీమన్న,శివరామ్ రెడ్డిఖాజా ,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి



– జిల్లా మాజీ అధ్యక్షులు గట్టుయాదవ్

పెద్దమందడి విజన్ ఆంధ్ర మే 11: కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గట్టు యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉంటూ నిత్యం సనాతన ధర్మం రక్షణ భేటీ బచావో భేటీ పడావ్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పే బండి.సంజయ్ వెంటనే తన కొడుకు బండి. భగీరత్ ను అరెస్టు చేయించి విచారణకు ఆదేశించాలని గట్టు యాదవ్ డిమాండ్ చేశారు. కె.టి.ఆర్ మీద డ్రగ్స్ ఆరోపణలు చేయడం నిరూపించలేకపోవడం నీ అసమర్ధతని దుయ్యబట్టారు. ఫోక్సో కేసు నమోదు చేసి 50గంటలు గడుస్తున్న నీ చీకటి మిత్రుడు రేవంత్ రెడ్డి సహకారంతో బాధితులను బెదిరిస్తూ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నావు అని దుయ్యబట్టారు. వెంటనే సాయి భగీరథ్ ను అరెస్టు చేయకపోతే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమములో నందిమల్ల.అశోక్,కె.మాణిక్యం,గంధం. పరంజ్యోతి, రఘు వర్దన్ రెడ్డి,కౌన్సిలర్స్ మురళీ సాగర్ శ్రీకర్ గౌడ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,నాగన్న యాదవ్,బొబ్బిలి.ప్రేమ్ కుమార్,నీలస్వామి,హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్,ధర్మా నాయక్, అస్లాం,కవితా నాయక్,ఇమ్రాన్,సూర్యవంశం.గిరి,ముని కుమార్, చిట్యాల.రాము,పోతులపల్లి.రాజు,సయ్యద్. జెమిల్ ,నందిమల్ల. రమేష్, విష్ణు సాగర్,జె.శ్రీనివాసులు,చిలుక.సత్యం,మంద. రాము,నందిమల్ల.సుబ్బు, అనపటి.రాము తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ పేటలో విద్యా వారోత్సవాలు

గోపాల్ పేట విజన్ ఆంధ్ర మే 11:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పరిపాలన కార్యక్రమం లో భాగంగా విద్యా వారోత్సవాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల గోపాల్పేటలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సుప్రజాత. సర్పంచు స్వప్న భాస్కర్ డిజిటల్ ఐడీపీ ఐపీఎఫ్ ప్యానల్ ను ప్రారంభించారు.కళాశాల ప్రత్యేకతలు, సంబంధించిన బ్యానర్ను విడుదల చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు. కార్య క్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశు శేషయ్య రాములు నరసింహ స్వర్ణలత అనిల్ శ్రీనివాస్ శర్మ ఉప సర్పంచ్ కేశవులు. చైర్మన్ వెంకటమ్మ పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

ఎందుకు అరెస్ట్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు.నిందితుడిని అరెస్టు చేయకపోగా తిరిగి బాధితులపైనే కేసు పెట్టడం దుర్మార్గమని, అసలు నిందితుడు ఇండియాలోనే ఉన్నాడా దేశం దాటించారా అని అన్నారు.8వ తేదీన ఫిర్యాదు వస్తే ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని ప్రధాన మంత్రి మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో 3 రోజుల తరువాత బండి సంజయ్ కుమారుడి పై ఫోక్సోకేసు నమోదు చేసి బాధితులకు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.బీజేపీ పార్టీ బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి లేదాస్వయంగా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబాన్ని బెదిరించినందుకు సాక్షాలను దాటి దాచిపెట్టె ప్రయత్నం చేసినందుకు బండి సంజయ్ ను మధ్యవర్తిత్వం వహించిన సంఘప్పను కేసులో నిందితులుగా చేర్చాలన్నారు. పోక్సో కేసులో నిందితుడైన బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరత్ ను వెంటనే అరెస్ట్ చెసి ఆ బాలికకు న్యాయం జరిగేలా చూడాలని బి ఆర్ ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు విజయ సాగర్ టిఆర్ఎస్ నాయకులు సుదర్శన్ రెడ్డి రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు

1 పేజీ తరువాయి

## స్టేజ్ వద్ద అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలి

మానవపాడు, మే 11 (విజన్ ఆంధ్ర):కర్నూలు – హైదరాబాద్ జాతీయ రహదారి అభివృద్ధి పనుల వల్ల మానవపాడు మండలం జల్లాపురం గ్రామానికి వెళ్లే మార్గానికి అవరోధం కలుగుతుంది అని పాత స్టేజ్ వద్ద కాకుండా ముందుకు వెళ్ళి ప్రధాన రహదారి పైన యు టర్న్ తీసుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కనుక స్టేజ్ వద్ద అండర్ పాస్ నిర్మాణం లేదా ఓపెన్ డివైడర్ ను ఏర్పాటు చేసేలా చూడాలని జల్లాపురం సర్పంచ్ నందిని వజ్ర ,ప్రజలు, జల్లాపురం రైతు సంఘం నాయకులు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ నీ కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఇట్టి విషయంపై ఏఐసిసి కార్యదర్శి స్పందిస్తూ ఎంపీ మల్లు రవి తో మాట్లాడి జాతీయ రహదారుల సంబంధించిన అధికారులతో సంప్రదించి మాట్లాడి సమస్యను పరిష్కారం చేయాలని సంపత్ కుమార్ ఎంపి మల్లు రవి ని కోరడం జరిగింది .

1 పేజీ తరువాయి

## సి ఎం ఆర్ ఎఫ్. చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్, మే 11( విజన్ ఆంధ్ర)::జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో 95 మంది లబ్ధిదారులకు అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు చేతుల మీదుగా లబ్ధిదారులకు 23,55,000/- లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళికలో విద్యా వారోత్సవాలలో

అయిజ, మే 11( విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా



సోమవారం నుంచి విద్యా వారోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో బాలుర మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.హా ప్రధానోపాధ్యాయులు నరేష్హా ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ శకుంతలమ్మ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఉప సర్పంచ్ చిన్న భీమన్న, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సులేమాన్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ప్రియాంక.

నారాయణపేట, మే 11 (విజన్ ఆంధ్రప్రతినిధి): ప్రజావాణి కార్య క్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమానికి. హాజరయ్యారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ కు సమ ర్పించగా, ప్రజల ఫిర్యా దులను సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్ సమస్యల పరి ష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్జీలను పెం డింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఫణీంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని రంగాల్లో నైపుణ్యం కోసమే వేసవి వినోదం

● దామరగిద్దలో 'వేసవి వినోదం' అట్టహాసంగా ప్రారంభం అన్ని రంగాల్లో నైపుణ్యం కలిగించడం కోసమే విద్యా విజ్ఞానం వేసవి వినోదం కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ సి ఎచ్ ప్రియాంక అన్నారు. సోమవారం దామరిగిద్దలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం బించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ చదువుతో పాటు నైపుణ్యాల సాధనే లక్ష్యం అని విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి ఈ సెలవుల్లో కనీసం 10 పుస్త కాలు చదవాలనీ అన్నారు. కేవలం మార్కులే కాకుండా, విద్యా ర్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ యడమే ఈ క్యాంప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గణి తం, సైన్స్ వంటి సబ్జెక్టులతో పాటు కంప్యూటర్ కోడింగ్, లీడర్‌షిప్ స్కిల్స్‌లో శిక్షణ ఇస్తారనీ తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 7 గంటలకు యోగా, ధ్యానం ద్వారా శారీ రక, మానసిక దృఢత్వాన్ని పెంచుతారన్నారు. సెల్ ఫోన్లకు పరిమితం కాకుండా, ఈ వేసవిలో మన చరిత్ర, కథలకు సంబంధించిన కనీసం 10 పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆడపిల్లలకు చదువు ద్వారా నే ఆర్థిక స్వతంత్రం, సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుం దని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 17 కేంద్రాలును ఏర్పాటు చేసి పకడ్బందీ సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 17 కేంద్రాలను విజయవంతంగా ప్రారంభిం చుకున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వసతులు కల్పిం చినట్లు అధికారులు తెలిపారు. ఈ శిబిరాల కోసం ప్రభుత్వం సుమారు రూ. 10.75 లక్షలబడ్జెట్‌ను కేటాయిం చిందని తెలిపారు, విద్యార్థు లకు భోజనం, ఆటపాట లు ,విద్యా సామాగ్రిని అంద జేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ సూచించారు. గత ఏడాది సమ్మర్ క్యాంప్‌ల ద్వారా పాఠశాలల్లో డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గిందని, ఈ ఏడాది కూడా అదే ఫలితా లను సాధించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఏఎంఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఏఎస్ఓ నాగార్జున రెడ్డి, ఎంఈఓ కృష్ణారెడ్డి, వివిధ గ్రామ ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

### కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి

జిల్లాలో మహిళా సంఘాల మాదిరిగా కిశోర (15 నుంచి 18 సంవత్సరాల లోపు) బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు. జిల్లాలోని ప్రతీ గ్రామ ంలో ఎంత మంది కిశోర బాలికలు ఉన్నారు ?. వారిలో ఎంత మంది సంఘాల్లో ఉన్నారు? ఇంకా ఎంత మంది సంఘా లలో చేరలేదు అనే పూర్తి సమాచారం తెలుసుకోవాలన్నారు. స్నేహ సమ్మ ర్ క్యాంప్ క్యాలెండర్ ను విడుదల చేశామని, ఆ క్యాలెండర్ ప్రకా రం కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయా లన్నారు. ముఖ్య ంగా ఎంపీడీవోలతో సమన్వయం చేసుకుని ఎక్కువ కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయించాలని జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు కు సూచించారు. స్నేహ సమ్మర్ క్యాంప్ చాలా ముఖ్యమైనదని ఆమె తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలు జరిగే మండలాలలో అవ గాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయా లని, తాను ఆ కార్యక్రమా లకు హాజరవుతానని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో విద్యా శాఖ, వ్యవసాయ శాఖలను పర్యవేక్షణ చేశానని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పనితీరు ఏ మాత్రం బాగా లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సెర్ఫ్ యాక్టివిటీస్ కూడా సంతృప్తికరంగా లేవని అసహ నం వ్యక్తం చేశారు. అన్నింట్లో చివరి స్థానంలో ఉందన్నారు. కొత్త డీఆర్డీవో వచ్చాక స్వయంగా తానే సమీక్ష చేస్తానని ఆమె స్పష్టం చేశారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోనూ మరిన్ని కొత్త కొత్త కార్యక్రమాలు, వ్యాపారాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిపివో సుధాకర్ రెడ్డి, డీపీ ఎం, ఏపీఎంలు, సీ సీ లు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ అడ్వాన్స్ పరీక్షల ను పకడ్బందీగా నిర్వహించాలి

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక సంబధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వీసీ హాల్ లో ఇంటర్మీడియట్










సప్లిమెంటరీ పరీక్షల నిర్వహ ణ అంశాలపై జిల్లా అధికారు లతో కలిసి సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియ ట్ థియరీ పరీక్షలు ఈ నెల13 నుండి ప్రాక్టికల్ పరీక్షలు 22 నుండి 25 వరకు జరగనున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 9 పరీక్షా కేంద్రా లను ఏర్పాటు చేసామని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. మొదటి సంవత్సరం ఇంట ర్మీడియట్ జనరల్ విభా గంలో 2513 మంది, ద్వితీ య సంవత్సరం జనరల్ విభాగంలో 1158 మంది విద్యార్థులు పరీక్షలకు హాజ రు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ సుదర్శన్, నర్సింహా రెడ్డి, డి.ఈ.ఓ.గోవిందరాజ్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట,మే 11 ( విజన్ ఆంధ్ర): నారాయణ పేట జిల్లా వాస్తవ్యులైన అర్హులైన గిరిజన బాల, బాలికల నుండి 2026-27 విద్యా సంవత్సరములో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ (బేగంపేట,రామంతపూర్),లో 1వ తరగతిలో (డే స్కాలర్) ప్రవేశము కొరకు అర్హులైన గిరిజన విద్యార్థి ని,విద్యార్థులనుండి ధరఖాస్తులు కొరబడుచు న్నవనీ గిరిజన అభివృద్ధి అధికారి యం. ఛత్రు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 సా. 5.00 గంటలలోపు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, రూమ్ నం: (123) ఐ డి ఓ సి, పాలకొండ, మహబూబ్ నగర్ కార్యాలయములో సమర్పిం చవలెననీ తెలిపారు. ఆ తదుపరి వచ్చిన దరఖాస్తు లు ఎట్టి పరిస్థితులలో తీసుకొనబడవనీ అన్నారు. దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాల యము, మహబూబ్ నగర్ నుండి పొందవచ్చుననీ తెలిపారు. ఈ నెల 22సాయంత్రం 3.00 గం. లకు లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయబడుననీ తెలిపారు. దరఖాస్తు చేసుకోను విద్యార్థిని,విద్యార్థులు జూన్ 1 నుండి 31మధ్య కాలములో జన్మించిన వారు మాత్రమే అర్హులు అని అన్నారు. తల్లిదండ్రులు వార్షిక ఆదాయము రూ. 1,50, 000 లు గ్రామీణ ప్రాంతము వారికి రూ. 2,00,000 పట్టణ ప్రాంతము వారికీ మించ రాదన్నారు. నివాస ధృవీ కరణ పత్ర ములు సంబదిత తహసేల్దార్ల నుండి పొంది యుండవలెననీ. కుల, పుట్టిన తేదీ, ఆదాయ ధృవీకరణ పత్రములు మీ సేవ ద్వారా పొందవలె నన్నారు. దరఖాస్తుతో అన్ని ధృవీకరణ పత్రముల జిరాక్స్ పై అట్టేస్ట్ చేయించి జతపరిం చగలరని తెలిపారు.

## డీజేల వాడకంపై నిషేధం.. ఎస్సై కేటి మల్లేష్

అయిజ మే 11( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై కేటీ మల్లేష్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీ పరిధిలో అను మతి లేకుండా అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్‌లను వినియో గించడం ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నది. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో




ఉన్నవారు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే విధంగా రాత్రి వేళల్లో అధిక శబ్దంతో డీజేలు వినియోగించరా దని మరోసారి హెచ్చరిస్తున్నామని అన్నారు. ఇకపై అనుమతి లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘిస్తూ డీజేలు నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయి. అవస రమైతే డీజే పరికరాలు స్వాధీనం చేసుకోవడం కూడా జరుగు తుందని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలకు సహ కరించాలని, ఏవైనా ఫిర్యాదులు ఉంటే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీ స్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

## వరి కొనుగోలు కేంద్రాలలో రైతుల సమస్యలను పరిష్కరించాలి.


● జూరాల,భీమ లింక్ కెనాల్ మరమ్మత్తులు చేయాలి

● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్



విపన్ గండ్ల విజన్ ఆంధ్ర మే 11:సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలో ఆఫీసులో ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలలో నెలలు తరబడి రైతులు ధాన్యం తీసుకొచ్చి కేంద్రాలలో పోసిన నేటికీ గన్ని బ్యాగులు,లారీల కొరత వల్ల ఎక్కడివి అక్కడనే ఉండి రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. పండించిన పంటను వడ్లు తూకం చేసి లారీలకు పంపితే తూకం, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేస్తూ క్వింటాల్కు ఐదు కేజీల నుంచి 8 కేజీల వరకు అదనంగా దోపిడీ చేస్తున్నారు,దీనిని వెంటనే అరికట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు, ఈ సమస్యల పరిష్కారం కోసం రేపు జరిగే కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎండాకాలంలో జూరాల,బీమా కాలువలు లింకు కెనాల్ మరమత్తులకు నోచుకోక తాగునీరు వృధా అవుతుంది, ఎండాకాలం సమయంలో ఈ మరమ్మత్తులకు నిధులు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయిస్తే జూరాల చివరి ఆయకట్టు వరకు నీరందే అవకాశం ఉందన్నారు, బీమా, కే ఎల్ ఐ కాలువలు కూడా పెండింగ్ పనులు ఉన్నాయి వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, రవి ప్రసాద్, మండల నాయకులు ఆది,ఆశన్న,నిరంజన్, బాల గౌడు, నాగరాజ్‌లి తదితరులు పాల్గొన్నారు


## కల్లుగీత సహకార సంఘ గ్రామ అధ్యక్షునిగా మదన్ గౌడ్ ఎన్నిక.



వెల్దండ మే 11 (విజన్ ఆంధ్ర.):మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో కల్లుగీత సహకార సంఘ ఎన్నికలను ఆప్కారి సహకార సంఘాల ఇన్స్పెక్టర్ యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా వెల్దండ గ్రామపంచాయతీకి చెందిన మట్ట మదన గౌడ్ ఏకగ్రీవంగా సహకార సంఘ గ్రామ అధ్యక్షునిగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా మట్ట విష్ణు గౌడ్, కార్యదర్శిగా కృష్ణయ్య గౌడ్ ,డైరెక్టర్ గా నిరంజన్ గౌడ్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మదన్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం అధ్యక్షుడు మట్ట మధన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ కులస్థుల సమస్యలపై ప్రతిక్షణం పనిచేస్తానని ,తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు గ్రామ సర్పంచి యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు మట్ట కృష్ణయ్య, నాగయ్య, రామచంద్రయ్య, చిన్న నాగయ్య, చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## సోదర భావంతో పండుగలు నిర్వహించుకోవాలి

- మక్తల్ సీఐ రామ్ లాల్



మక్తల్ మే 11 (విజన్ ఆంధ్ర):జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రానున్న బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్ సూచించారు. సోమవారం ఉట్కూరు పోలీస్ స్టేషన్‌లో హిందూ, ముస్లిం మత పెద్దలతో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ లాల్, ఎస్సై రమేష్, వెటర్నరీ డాక్టర్లు మానస, సాయి వరుణ్ లు శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ... గోవుల అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగే, చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోరాదని, అనుమానితులతో గొడవలకు దిగకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సమిస్తాపూర్ బోర్డర్ చెక్పోస్ట్ వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా చేసే సమయంలో వాటికి సంబంధించిన పత్రాలు కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పరస్పర సహకారం, సోదరభావంతో వ్యవహరించి తమ పండగలను నిర్వహించుకోవాలని అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మత పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గోలి శ్రీనివాస్ రెడ్డి దంపతులు



కల్వకుర్తి, మే11(విజన్ ఆంధ్ర):తిరుమల తిరుపతి దేవస్థానంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సుమలత దంపతులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు.

## హైమాక్స్ లైట్లు ప్రారంభం చేసిన



మక్తల్, మే 11 (విజన్ ఆంధ్ర): ఆత్మకూర్ మున్సిపల్ ఎలక్షన్లో ఇచ్చిన హామీని నెరవేర్చిన బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి మాట్లాడుతూ బీసీ కాలనీ ఆరో వార్డులో తన సొంత ఖర్చులతో ఈరోజు ఐమాక్స్ లైటు ప్రారంభించడం జరిగిందని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. ఆలయ నిర్వాహకుల కోరికమేరకు తన వంతు సహకారంగా Rs.50,000/- రూపాయలను విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్ కుమార్ ,కౌన్సిలర్ పుల్లరి భరత్ ,జిందే జ్యోతి ,చెట్ల లలిత,జిల్లా నాయకులు కే ఆనంద్,ఆంజనేయులు ముదిరాజ్ ,పట్టణ అధ్యక్షుడు మండ్ల సురేష్ , బీసీ కాలనీ బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు కబ్జాకోరులు – కాంగ్రెస్ నాయకుల తీవ్ర విమర్శలు



- గత 10 సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యం
- భూ దందాలు, అక్రమాలకు పాల్పడ్డారు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తో అభివృద్ధి పరుగులు
- అసత్య ప్రచారం మానుకోండి కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

జడ్చర్ల,(విజన్ ఆంధ్ర)మే 11:జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, భూకబ్జాలు, అక్రమాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. గత పది సంవత్సరాల పాలనలో జడ్చర్ల అభివృద్ధిని పూర్తిగా విస్మరించి, ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపాలిటీలో డ్రైనేజీ వ్యవస్థను కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు కలిసి నియోజకవర్గంలో విచ్చలవిడిగా భూకబ్జాలు, భూ దందాలు నిర్వహించి పేద ప్రజలకు అన్యాయం చేశారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చేసిన తప్పిదాల కారణంగానే మార్కెట్‌కు చెందిన యాదగిరి అనే వ్యక్తి సస్పెండ్ అయ్యాడని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకంటే రెండు పోలీస్ స్టేషన్లు కావాలని అడిగిన అసమర్థ మాజీ ఎమ్మెల్యే అని విమర్శించారు. జడ్చర్ల ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా స్వార్థ రాజకీయాలు మాత్రమే చేశారని అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలో నిధులు కేటాయించి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, దేవాలయాలు, ప్రజా సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తూ, జడ్చర్ల నియోజకవర్గానికి ట్రిపుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయాలను మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి దక్కుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు చేసిన అవినీతి బండారాన్ని ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చివరగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, జడ్చర్ల ప్రజలు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సహకారంతో ఊట్కూర్ అభివృద్ధికికృషి



ఊట్కూర్, మే 11 ( విజన్ ఆంధ్ర):ఎంపీడీకే అరుణ సహకారంతో ఊట్కూర్ పట్టణ అభివృద్ధికి శక్తివంచన కృషి చేస్తానని ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని 7వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు లక్ష రూపాయలతో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడతాననిఅన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ సిసి రోడ్డు పనులు, డ్రైనేజీలపై స్లాబులువేయడం వంటి పనులు చేపడుతున్నామనిఅన్నారు. వారాంతపు సంతలో ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరలో వివిధ సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఊట్కూర్ పట్టణంలోని 16 వార్డులు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని ఎంపీడీకే అరుణ నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజీ హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు తడి పొడి చెత్త వేర్వేరుగా చెత్తా సేకరణ వాహనంలో వేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరే విధంగాచూస్తామన్నారు. పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉ పసర్పంచ్ రమేష్, వార్డు సభ్యురాలు హీనా పర్వీన్ ముజాహిద్, నాయకులు బాలాంజనేయులు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీసహకారంతో ఊట్కూర్ అభివృద్ధికికృషి.

ఎంపీడీకే అరుణ సహకారంతో ఊట్కూర్ పట్టణ అభివృద్ధికి శక్తివంచన కృషి చేస్తానని ఊట్కూర్ సర్పంచ్ ఎం. రేణుక భరత్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని 7వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు లక్ష రూపాయలతో డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడతాననిఅన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో డ్రైనేజీ సిసి రోడ్డు పనులు, డ్రైనేజీలపై స్లాబులువేయడం వంటి పనులు చేపడుతున్నామనిఅన్నారు. వారాంతపు సంతలో ప్రజలకు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరలో వివిధ సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఊట్కూర్ పట్టణంలోని 16 వార్డులు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని ఎంపీడీకే అరుణ నిధులతో సీసీ రోడ్డు డ్రైనేజీ హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు తడి పొడి చెత్త వేర్వేరుగా చెత్తా సేకరణ వాహనంలో వేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు చేరే విధంగాచూస్తామన్నారు. పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యురాలు హీనా పర్వీన్ ముజాహిద్, నాయకులు బాలాంజనేయులు, అమీర్ తదితరులు పాల్గొన్నారు.



## గోరక్ష చట్టాలు అమలు చేయాలని ఎస్ఐకి వినతి




గోరక్ష చట్టాలు అమలు చేయాలని వినతిపత్రం ఇస్తున్న విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ నాయకులు

బక్రిద్ సందర్భంగా పకడ్బందీగా గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సోమవారం సీఐ రాంలాల్, ఎస్సై భాగ్యలక్ష్మీ రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు.వేదకాలం నుంచి దేవతా స్వరూపంగా వేదకాలంగా నుంచి గోవును ఆరాధ్య దేవతగా పూజిస్తామని.. బక్రిద్ పండుగ సందర్భంగా గోవధ రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. హిందూ మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని.. చట్టానని అమలు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చేష్టలు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకొని పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం.గోవులను ప్రస్తుతం విచ్ఛలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటూ వేల టన్నుల గోమాంసాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని పేర్కొన్నారు. గోవులను కాపాడాలనే ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1977లో చట్టం తెచ్చింది. ప్రస్తుతం చట్టవిరుద్ధంగా రాష్ట్రంలో విచ్ఛలవిడిగా గోవధ జరుగుతున్న చట్టాన్ని అమలు చేయాల్సిన యంత్రాంగం చూసి చూడనట్టుగా వ్యవహరిస్తూ ఇప్పటికైనా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుకు తగు చర్యలు తీసుకోవాలని 16 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పోలీసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ భాస్కర్ రెడ్డి, కార్యదర్శి మల్లి కార్జున రావు, జుట్ల హన్మంత్, బజరంగ్ దళ్ కో కన్వీనర్ భీమేష్, సంయోజక్ రాహుల్, గోరక్ష సంయోజక్ అనిల్ శివ, లింగం రమేష్, నరేష్, శంకర్, రామాంజనేయులు, నవీన్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని అరాచకం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు!



మక్తల్ ,మే 11 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో ఒక 17ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేంద్ర మంత్రి కొడుకుపై పోక్సో (ఫూజుూా) కేసు నమోదై 3 రోజులు కావస్తున్నా అరెస్ట్ చేయకపోవడం సిగ్గుచేటు.ఎందుకంటే ఈ దేశంలో అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం ఉంటుందని ఈ పరిస్థితి బట్టి చెప్పొచ్చు ఈ పోలీస్ యంత్రాంగం రాజకీయ నాయకులకు ఒకలా ఉంటుందా?పోక్సో కేసులో నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తు మక్తల్ కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద మక్తల్ బి ఆర్ ఎస్ యువజన విభాగం నిరసన కార్యక్రమం చేపట్టారు.పూర్తిగా సిగ్గు వదిలేసిన కాంగ్రెస్ పార్టీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకుపై ఇంత తీవ్రమైన పోక్సో కేసు నమోదైతే.. కనీసం స్పందించని కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర లో ఉన్నారా లేరా అని బి ఆర్ ఎస్ యువజన విభాగం డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో మక్తల్ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ నాయకులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## జడ్చర్లలో 2.71 కేజీల గంజాయి పట్టివేత

జడ్చర్ల,(విజన్ ఆంధ్ర)మే 11:జడ్చర్ల పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరు మహిళలను ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2.71 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్. నరసింహారెడ్డి సోమవారం వెల్లడించారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి, జిల్లా అబ్కారి శాఖ అధికారి సుధాకర్ ఆదేశాల మేరకు జడ్చర్ల ఎక్సైజ్ సీఐ విప్లవ్ రెడ్డి నేతృత్వంలో న్యూ బస్టాండ్ వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో పశ్చిమ బెంగాల్‌కు చెందిన ముని బరనో, కల్పన బారమాన్ అనే ఇద్దరు మహిళలు పట్టుబడ్డారు. వారి వద్ద 2.71 కేజీల గంజాయి లభించింది. విచారణలో నిందితులు బెంగాల్ రాష్ట్రం నుంచి కేజీ రూ.30 వేల చొప్పున గంజాయి తీసుకొచ్చి, 5 గ్రాముల చొప్పున ప్యాకెట్లు తయారు చేసి జడ్చర్ల బాలానగర్‌లోని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులను లక్ష్యంగా చేసుకుని రూ.300 చొప్పున విక్రయిస్తున్నట్లు అంగీకరించారని అధికారులు తెలిపారు. ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి తెలిపారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు విక్రయించినా, వాడినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం ఎక్సైజ్ పోలీసులకు అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎల్. నరసింహారెడ్డి, సీఐ విప్లవ్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎస్సైలు కార్తీక్ రెడ్డి, జె. నాగరాజు, సిబ్బంది మాల్డా కంటయ్య, సురేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కొర్లకుంటలో గంజాయి కలకలం

- ముగ్గురు నిందితుల అరెస్టు -ఎస్సై జె. నరేష్

వీపనగండ్ల, మే 12(విజన్ ఆంధ్ర):వీపనగండ్ల మండల పరిధిలో కొర్లకుంట తేల్లరాళ్లపల్లి తాండ గ్రామానికి చెందిన కొందరు యువకులు గంజాయి విక్రయిస్తున్నారని పోలీసుల సమాచారంతో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఈ సందర్భంగా ఎస్సై జె నరేష్ మాట్లాడుతూ,,, తేదీ : 10-05-2026 రోజున సుమారు సాయంత్రం 4:00 గంటల సమయంలో కొర్లకుంట గ్రామానికి చెందిన కేతావత్ రమేష్ (20), వృత్తి ఆటో డ్రైవర్, ఆటో నంబర్ ౨+ 15 ౨ 2571 లో సీట్ కింద గంజాయి తీసుకెళ్తుండగా, నమ్మదగిన సమాచారం మేరకు వల్లభాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద సిబ్బంది మరియు క్లూస్ టీమ్ సహాయంతో పట్టుకున్నారు. అతని వద్ద నుండి 15 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ఈరోజు జైలుకు తరలించినట్లు తెలిపారు.విచారణలో గత మూడు సంవత్సరాలుగా తెల్లరాళ్లపల్లి తాండాకు చెందిన సంతోష్, నిఖిల్, సాయి లతో కలిసి గంజాయి సేవిస్తూ, ఇతరులకు విక్రయిస్తే డబ్బులు వస్తాయని భావించి గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు రమేష్ వెల్లడించినట్లు ఎస్సై జె. నరేష్ తెలిపారు. వీరంతా కలిసి ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. సంతోష్ గంజాయిని రమేష్‌కు ఇచ్చి ఆటోలో పంపగా, సమాచారం ఆధారంగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రమేష్‌ను జైలుకు పంపినట్లు తెలిపారు. మిగిలిన ముగ్గురు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు, అలాగే కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై పేర్కొన్నారు. ఈ ఘటంలో అసలైన నిందితుడు పరారీలో ఉన్న అతని త్వరలో పట్టుకొని పూర్తి వివరాలు వివరిస్తామని అన్నారు.

### డ్రంకెన్ డ్రైవ్ కేసులో నిందితుడికి రెండు రోజుల జైలు..

వెల్దండ, మే 11 (విజన్ ఆంధ్ర):వెల్దండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామానికి చెందిన వరకాల భాస్కర్ వయస్సు (30) రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ విధులలో భాగంగా వెల్దండ పోలీస్ స్టేషన్ ముందు నేషనల్ హైవే పై వాహనాల తనిఖీ చేస్తుండా మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీసులకు చిక్కిన నిందితుడిని సోమవారం కోర్టులో హాజరుపరచగా, కల్వకుర్తి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ జడ్జి నడిగొట్టు శ్రీనిధి అతనికి రెండు రోజులు సాదరణ జైలు శిక్ష విధించారు.మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని వెల్దండ ఎస్సై గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి హెచ్చరించారు.

## 4 నెలల జీతాలు తక్షణమే జీతాలు చెల్లించాలి




గద్వాల మే 11( విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా డిపిఓ శ్రీకాంత్ కు 4 నెలల జీతాలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే జీతాలు చెల్లించాలి ఐఎఫ్ టియు.జిల్లా అధ్యక్షులు. జమ్మిచేడు కార్తీక్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని గ్రామపంచాయతీ వర్కర్లు 1200 మంది పైచిలుకు కార్మికులు ఉన్నారని వారు తెలిపారు. గ్రామపంచాయతీలో పని చేస్తున్న కార్మికులు వేసవికాలంలో ఎదుర్కొంటున్న సమస్యలు డిపిఓ దృష్టికి వారు తీసుకెళ్లారు. సమస్యలు గ్రామపంచాయతీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు (వేసవి కాలం )ఎండ ఎక్కువగా ఉండడం వలన కార్మికులు ఇబ్బంది పడుతున్నారు కావున కార్మికుల సమస్యలపై స్పందించి కార్మికులకు పని గంటలు తగ్గించి ఉదయం 5 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పనిచేయడానికి అనుమతి ఇవ్వగలరని కోరారు. కొత్తగా వచ్చిన సర్పంచులు, దాదాపు15 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను పనిలో నుండి తొలగిస్తామని రాజకీయ ప్రలోభాలకు గురి చేస్తున్నారు తెలిపారు. అదేవిధంగా సకాలంలో జీతాలు నేరుగా కార్మికుల అకౌంట్లలో జమ కావాల్సింది గా డిపిఓ ను వారు కోరారు.ఈ కార్యక్రమంలో గంజిపేట కోళ్ల అంజి ఎజ్కేల్ ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 13 నుంచి ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



గద్వాల మే 11 (విజన్ ఆంధ్ర):ఈనెల 13వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్న 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టికెట్ లోని నియమ, నిబంధనలను క్షుణ్ణంగా చదువుకొని వాటి ప్రకారం పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

## మున్సిపల్ నూతన కమిషనకు సన్మానం



అయిజ, మే 11(విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ నూతన కమిషనర్ పి చంద్రశేఖర్ రావుని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మాస్టర్ షేక్షావలి ఆచారి ,ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు,మహబూబ్ పాషా, చిన్నికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి బస్వరాజు, రఘు గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల పరిశీలన

– వయోవృద్ధుల ఆశ్రమం, బాల సదనం సందర్శన.

–జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక



నారాయణపేట ప్రతినిధి మే 11 (విజన్ ఆంధ్ర) నారాయణపేట మున్సిపాలిటీలో పరిధిలో గల ఒకటో వార్డులో విస్తృతంగా పేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక సోమవారం విస్తృతంగా పర్యటించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణలో భాగంగా ఒకటో వార్డులో కొనసాగుతున్న పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ను మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలనలో భాగంగా వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వార్డు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, మురుగు కాల్వల పరిశు భ్రతపై ఎలా ఉందో వార్డు వాసులతో వాకబు చేశారు. ఇళ్లలో పోగు అయ్యే చెత్తను చెత్తను మున్సిపాలిటీ చెత్త సేకరణ ఆటోలలోనే వెయ్యాలని, ఆరుబయట పరిసరాలలో వేయవద్దని వార్డు ప్రజలకు కలెక్టర్ సూచించారు. వార్డులలో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, పారిశుధ్య సేవలను మరింత మెరుగు పరచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టర్ ఒకటో వార్డు బారంబావి సమీపంలో గల వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడ ఆశ్రయం పొందుతున్న వృద్ధుల యోగ క్షేమాల గురించి అడిగి, వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆశ్రమంలో ఎంతమంది వృద్ధులు ఉన్నారని, వారికి కల్పిస్తున్న వసతి సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలో అవసరైన సదుపాయాలను నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పక్కనే ఉన్న బాలసదన్ కూడా కలెక్టర్ సందర్శించారు అక్కడున్న విద్యార్థుల తో ముచ్చటించారు. విద్యార్థుల వివరాలను తెలుసుకున్న ఆమె ఎవరెవరు ఏ, ఏ తరగతులు చదువుతున్నారనీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సదనం లోని గదులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం, భోజన సదుపాయాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ మంజుల, కమిషనర్ ఎన్. శంకర్, వార్డు కౌన్సిలర్ సుతారి సత్య రఘుపాల్ రెడ్డి, ఇంజినీర్ మహేష్, పర్యావరణ ఇంజనీర్ భరత్, మున్సిపాలిటీ జవాన్లు, వాటర్, ఎలక్ట్రికల్, ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో మే 11: ప్రతి సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయములో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై వనపర్తి వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్ కు ఫిర్యాదులను అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా డిఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## జన గణన ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్

నారాయణపేట మే 11 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సోమవారం జిల్లా కలెక్టర్ సీ. హెచ్. ప్రియాంక జన గణన ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. జన గణనలో భాగంగా మొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని కలెక్టర్ తెలిపారు. ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ప్రజలు సరైన సమాధానాలు చెప్పి జిల్లాలో జన గణన ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. కాగా ఈ నెల రోజుల పాటు ప్రచార వాహనం జన గణన పై గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం చేయనున్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, సీపీఓ కాఘువాహన్, డీపీ ఆర్వో రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, సీపీఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



తిమాజీపేట, (విజన్ ఆంధ్ర) మే 11: నాగర్ కర్నూల్ జిల్లా తిమాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి అర్హులైన కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వివేక్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు, కార్యకర్తలు తిరుపతయ్య, హర్ష వర్ధన్, బహుదూర్ శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కోడేరు లో ఘనంగా 99 వ ప్రణాళికా కార్యక్రమం

కోడేరు మే 11 (విజన్ ఆంధ్ర) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "99 ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిందని. ఈ కార్యక్రమంలో విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో సాగాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన విద్యా అవకాశాలు, మంచి వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ బగవేని నరసింహులు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ప్రోత్సాహకరమైన సందేశాలు అందించారు. ఈ కార్యక్రమానికి కోడేరు గ్రామ సర్పంచ్ శ్రీ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి, బృందం హాజరుకాగా, ప్రిన్సిపాల్ కి ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయడం ఆనందగా ఉందని ఈ సందర్భంగా పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరుపుకోవడం జరిగిందని ఈ కార్యక్రమంలో కోడేరుఉప సర్పంచ్ మాసయ్యవార్డు సభ్యులు సోప్పరి సత్యనారాయణ ఆది శరత్ మిద్దె రామకృష్ణ. పోడేండ్ల తిరుపతయ్య సోషల్ మీడియా ఇన్చార్జి వాల్మీకి మద్దిలేటి నాయుడు పాల్గన్నారు.

## శిఖర్ గానిపల్లిలో చెరువు భూముల కబ్జా – కలెక్టర్‌కు ఫిర్యాదు



జడ్చర్ల,(విజన్ ఆంధ్ర)మే 11:జడ్చర్ల మండలం, శిఖర్ గానిపల్లి గ్రామంలోని చెరువు, గ్రామ కంఠం భూములు అక్రమానికి గురవుతున్నాయని ఆ గ్రామానికి చెందిన మండ్ల స్వామి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్లు 936, 893 లోని ప్రభుత్వ భూములను కొందరు ఆక్రమించుకుంటున్నారని, వెంటనే సర్వే చేసి ఆ భూములను కాపాడాలని ఆయన ఫిర్యాదులో కోరారు. చెరువులు, కుంటలకు చెందిన భూములను పరిరక్షించాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని మండ్ల స్వామి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన కలెక్టర్ కార్యాలయ అధికారులు, సంబంధిత భూములకు ఏడీ సర్వే నిర్వహించి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. దీంతో స్థానికంగా ప్రభుత్వ భూముల కబ్జా వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది.

## విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.




వెల్దండ మే 11 (విజన్ ఆంధ్ర.)విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారని గ్రామ సర్పంచి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని వందే మాతరం ప్రభుత్వ కళాశాలలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా సోమవారం ఐఎఫ్ పీ/ఐడీపీ ఎల్ఇడి టీవీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ , డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిందని అన్నారు, కళాశాల స్థాయి నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి కళాశాలలో కూడా మధ్యాహ్నం భోజనం (సన్నబియ్యం) ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు అన్ని పరీక్షలలో 100% శాతం ఉత్తీర్ణతతో పాటు మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ ఉ మా మనీలా సంజీవ్ కుమార్,కళాశాల ప్రిన్సిపల్ గోపాల్ రావు, ఉ ప సర్పంచ్ ఎర్ర శ్రీను, వార్డు సభ్యులు పసునోజు వాణి పురుషోత్తంచారి, గుద్దటి కిష్టల్, పాలాది మల్లీశ్వరి రంగనాథం, గోసుల కొండల్, మసిగుండ్ల వెంకటేష్, మారేపల్లి శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట భరత్ గౌడ్, తిరుపతి రెడ్డి, గొడుగు చంద్ర శేఖర్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

పెబ్బేరు, మే 11 ( విజన్ ఆంధ్ర ):మండలం లో ని వివిధ గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పర్యటించారు. పెబ్బేరు పట్టణం లోని కేజీబీవీ లో వేసవి శిబిరం ప్రారంభించారు. జానూంపల్లి గ్రామంలోరెడ్డి సంఘము భవనం భూమి పూజ చేశారు. అలాగే జానూంపల్లి ఉమునగామన్ దీన్నే, గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. శ్రీరంగాపూర్ మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా ప్రతిష్టిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం లో ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు . కంచిరావు పల్లి గ్రామంలో శ్రీ బీరప్ప ఆలయంలో పూజలోాల్గొన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి అభినందనలు తెలిపారుపెబ్బేరు మండలం జనుంపల్లీ, మునగమాన్ దీన్నే, శ్రీరంగాపురం మండలంలోని వెంకటాపురం గ్రామాలకు చెందిన పలువురు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు వనపర్తి శాసనసభ్య గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు సోమవారం హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందించారు కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా తరగతుల శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెబ్బేరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు రేషన్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో క్రీడలు, నృత్యాలు, ఆంగ్లము గణితము, చిత్రలేఖనం, కరాటే లాంటి వాటిపై శిక్షణ ఇస్తారని విద్యార్థులు శ్రద్ధసక్తులతో నేర్చుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. వేసవి సెలవుల్లో కొనసాగుతున్నందున వనపర్తి జిల్లా పరిధిలోని 15 కస్తూర్బా గాంధీ పాఠశాలల నుంచి రోజుకు ఒక పాఠశాలకు చెందిన అధ్యాపకులు ఇక్కడ విధులు నిర్వహిస్తుంటారని విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులకు లోను కాకుండా శిక్షణ పొందవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు.